ప్రజాశక్తి
శనివారం 8 జూన్ 2024
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



12న కేసరపల్లిలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం

ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి - గన్నవరం : ఈ నెల 12 మధ్యాహ్నం 11.27 గంటలకు 4వ సారి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. కృష్ణాజిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లి సమీపంలోని ఐటి పార్క్ వద్ద జాతీయ రహదారి పక్కన ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మాజీ ఎంపిపి పొట్లూరి బసవరావు స్థలంలో వేదిక పనులు ప్రారంభించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సభా స్థలాన్ని శుక్రవారం రాత్రి పరిశీలించారు. కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ, ఎస్‌పి నయీం తదితరులు కూడా పరిశీలించి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 11వ తేదీన తెలుగుదేశం ఎమ్మెల్యేలు భేటీ కానున్నారు. ఇందులో ఆ పార్టీ పక్ష నేతగా చంద్రబాబును ఎన్నుకోనున్నారు. అనంతరం ఆ నివేదికను రాష్ట్ర గవర్నర్‌కు పంపనున్నారు. 12న గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటి పార్క్ వద్ద సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర ప్రముఖులు హాజరవుతారని తెలిసింది.

దాడులతో ఉద్రిక్తత

- కొడాలి, వంశీ ఇళ్లపై రాళ్ల దాడి
- భయానక పరిస్థితులతో ప్రజల్లో అలజడి

ప్రజాశక్తి - విజయవాడ, గన్నవరం, గుడివాడ

రాజకీయ కక్షలు, కార్పణ్యాలతో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలు అట్టుడుకుతున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం ఇవి మరింత ఉధృతమయ్యాయి. ఈనెల 4వ తేదీన ఫలితాలు వెలువడిన రోజున విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీ, మచిలీపట్నంలో మాజీ మంత్రి పేర్ని నాని ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొనగా, తాజాగా శుక్రవారం గుడివాడ, విజయవాడల్లో మళ్లీ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో ప్రజల్లో తీవ్ర అలజడి, ఆందోళన బయలుదేరింది. మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎంఎల్ఏ వల్లభనేని వంశీ ఇళ్లపై శుక్రవారం టిడిపి కార్యకర్తలు దాడులకు దిగారు. విజయవాడలో వంశీ ఇంటిపై యార్లగడ్డ అనుచరులు దాడి చేశారు. కత్తులు, రాడ్లు, ఇటుకలను పలు వాహనాల డిక్కీల్లో పెట్టుకొని నేరుగా వంశీ ఉంటుంటున్న అపార్టుమెంట్‌కు చేరుకొని భయానక పరిస్థితిని సృష్టించారు. పోలీసులు, అదనపు బలగాలున్నా లెక్క చేయకుండా ఇష్టారాజ్యంగా రెచ్చిపోయారు. ఈ దాడిలో రెండు కార్లు ధ్వంసమయ్యాయి. పోలీసులు రంగ ప్రవేశం లాఠీఛార్జ్ చేసి అందరినీ చెదరగొట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. టిడిపి శ్రేణులు అక్కడికి భారీగా చేరుకోవడంతో సిఆర్‌పిఎఫ్ దళాలను రంగంలోకి దింపారు. అలాగే తెలుగు యువతకు చెందిన కొందరు నాయకులు గుడివాడలోని కొడాలి నాని ఇంటిపైకి రాళ్లు, గుడ్లతో దాడి చేశారు. ఆపై టపాసులు కాల్చి నానా హంగామా సృష్టించారు. ఇంట్లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. విజయవాడ రాజీవ్‌నగర్‌లో నివాసం ఉంటున్న వైసిపి నాయకులు పెద్దిరెడ్డి శివారెడ్డి ఇంటిపై గురువారం అర్థరాత్రి టిడిపి కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు. ఈదాడిలో ఆయన కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఇంటి బయట ఉన్న ఫర్నీచర్‌ను పూర్తిగా ధ్వంసం చేశారు.



విజయవాడలో వంశీ ఇంటిపై దాడి చేస్తున్న టిడిపి కార్యకర్తలు



గుడివాడలో కొడాలి ఇంటి వద్ద బాణా సంచా కాల్చి గలాటా సృష్టిస్తున్న టి డిపి కార్యకర్తలు

గన్నవరంలో వంశీ కార్యాలయం వద్ద పోలీసుల మొహరింపు

ప్రజాశక్తి - గన్నవరం : కృష్ణాజిల్లా గన్నవరంలోని వైసిపి కార్యాలయం (వంశీ కార్యాలయం) వద్ద శుక్రవారం రాత్రి పోలీసుల పెద్దఎత్తున మొహరించారు. విజయవాడలో మాజీ ఎంఎల్ఏ వల్లభనేని వంశీ నివాసం ఉంటున్న



(మిగతా 2లో)

మా వారిని రెచ్చగొట్టారు

గన్నవరం ఎంఎల్ఏ యార్లగడ్డ వెంకట్రావు

ప్రజాశక్తి - గన్నవరం : తమ వారిని వంశీ మనుషులే రెచ్చగొట్టారని, అదేమిటని అడగటానికి ఆ రోడ్డుకి వెళ్లిన తమ యువకులను వంశీ అనుచరులు దుర్భాషలాడారని, అందువల్లే ఘర్షణ ప్రారంభమైందని గన్నవరం ఎంఎల్ఏ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఇరు వైపుల వారిని పంపించాల్సిన పోలీసులు తమ వారిని కొట్టారని పేర్కొన్నారు. సిఆర్‌పిఎఫ్ బలగాలతో లాఠీఛార్జి చేయించారని పేర్కొన్నారు. దీంతో ఎనిమిది మందికి గాయాలయ్యాయని తెలిపారు. వారిని ఆస్పత్రికి తరలించకుండా స్టేషన్లో ఉంచారని తెలిపారు. మాచవరం పోలీసుస్టేషన్లో ఉన్న ముగ్గురిని తాను ఆస్పత్రిలో చేర్చారని తెలిపారు. ఇంకా ఐదుగురి ఆచూకీ తెలియడం లేదని (మిగతా 2లో)

టిడిపి టచ్‌లోకి వైసిపి కార్పొరేటర్లు?

- వేగంగా మారుతున్న విఎంసి రాజకీయ పరిణామాలు
- తీవ్ర నైరాశ్యంలో వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థలో (విఎంసి) లో రాజకీయ పరిణామాలు చాలా వేగంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ప్రభావం విఎంసి రాజకీయాలపైనా పడుతున్నాయి. బెల్లం ఎక్కడుంటే అక్కడ ఈగలు ముసిరినట్లు అధికారం ఎవరికి ఉంటే ఎటువైపు కొందరు ప్రజాప్రతినిధులు గోడ దూకే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితే విజయవాడ నగర పాలక సంస్థ అధికార వైసిపి సభ్యుల్లో నెలకొంది. "త్వరలోనే భారీ మార్పులు చూస్తారు" అని విఎంసిలోని అధికార వైసిపికి చెందిన ఓ సీనియర్ కార్పొరేటర్ తన అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. వన్‌టౌన్‌లోని అధికారి వైసిపికి చెందిన పది మంది కార్పొరేటర్లు ఎన్‌డిఎ మిత్రపక్షాల నేతలతో టచ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. అలాగే సెంట్రల్‌తోపాటు తూర్పు నియోజకవర్గం లోని అధికారపక్షం కార్పొరేటర్లలో ఓ రకమైన నైరాశ్యం ఆవరించి, ప్రస్తుతం తమ కింకర్తవ్యం ఏమిటనే దశకు వెళ్లారని తెలిసింది. సెంట్రల్లో టిడిపి ఎంఎల్ఏగా ఎన్నికైన బొండా ఉమా మహేశ్వరరావుతో విఎంసిలోని పలువురు అధికారపక్షం కార్పొరేటర్లు టచ్‌లో ఉన్నట్లు తెలిసింది. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోకపోతే తమ రాజకీయ భవిష్యత్ అంధకారమేనని పలువురు కార్పొరేటర్లు భావిస్తున్నట్లు తెలిసింది. మారీ ముఖ్యంగా విఎంసి పాలకవర్గంలో జరుగుతున్న పరిణామాలు, అధికారులు, మేయర్, కార్పొరేటర్ల మధ్య ఉన్న పరిస్థితులు, నగరంలో పార్టీ స్థితిగతులపై మాట్లాడే నాథుడుకానీ, అజమాయిషీ చేసి, గాడిలో పెట్టేనాథుడుగానీ లేకపోవడంతో నగరంలోని మూడు నియోకవర్గాల్లోని వైసిపి కార్పొరేటర్లు అయోమయంలో ఉన్నట్లు తెలిసింది. అంతేగాక పలువురు కార్పొరేటర్లు టిడిపిలోకి వెళ్లేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. మరోవైపు బెట్టుచేస్తున్న వైసిపి కార్పొరేటర్లకు ఆటుపాలనా పరంగా, ఇటు అధికారుల పరంగా అన్ని రకాలుగా దారులు మూసివేయించి కట్టడి చేసేందుకు టిడిపి, బిజెపి ఎంఎల్ఏలు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.



ఢిల్లీలో పవన్‌కళ్యాణ్‌కు ఎంపి బాలశౌరి స్వాగతం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాష్ట్రాభివృద్ధికి ఎన్‌డిఎ కూటమి కృషి చేస్తుందని, దీనిలో భాగంగానే మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో చేపడతామని బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి ప్రకటించారు. ఢిల్లీలో ఉన్న ఆయన ఎన్‌డిఎ కూటమి సమావేశానికి హాజరైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈసమావేశంలో తోటి మాజీ, తాజా ఎంపిలను ఆత్మీయంగా కలిశారు. ఈ సమావేశానికి హాజరైన కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్, తాజా ఎంపిలు ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషి, కిరణ్ రిజుజు తదితరు లను ఎంపి కలిశారు.





సిఎస్ నీరబ్‌కు పుష్పగుచ్ఛాలు అందిస్తున్న కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, విఎంసి కమిషనర్ దినకర్



సిఎస్‌ను కలిసిన కలెక్టర్, జెసి, విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన నీరబ్ కుమార్ ప్రసాద్‌ను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఇవిఎం, వివిప్యాట్లకు భద్రత

వార్త 2లో



నూతన ప్రభుత్వ ఆకాంక్షలకనుగుణంగా సేవలు

జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : నూతన ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించి జిల్లాకు మరింత వన్నె తెచ్చేందుకు కషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. ఏపీఎన్జీవో అసోసియేషన్ నగర శాఖలో ఖాళీ అయిన పదవులకు కో ఆప్షన్ పద్ధతిలో ఎన్నికైన నగర శాఖ అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్, సహాధ్యక్షులు బి.రాజశేఖర్, ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ నజీరుద్దీన్, కోశాధికారి డిఎస్ఎన్ శ్రీనివాస్ సంఘ నాయకులతో కలిసి శుక్రవారం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీఎన్జీవో అసోసియేషన్ జిల్లా మాజీ కార్యదర్శి ఎండి.ఇక్బాల్, సహ అధ్యక్షులు పీవి రమేష్, కోశాధికారి బి.సతీష్ కుమార్, నగర శాఖ కార్యదర్శి వివి.ప్రసాద్, ఉపాధ్యక్షులు బి.మధుసూదనరావు, మహిళా కార్యవర్గ సభ్యులు కె.శివలీల, బి.విజయశ్రీ, ఎండి.ఖాసీం సాహెబ్ తదితరులు ఉన్నారు.

ఇవిఎం, వివిప్యాట్లకు భద్రత

ప్రజాశక్తి-విజయవాడ : సాధారణ ఎన్నికల నిర్వహణలో ఉపయోగించిన ఈవీఎం, వీవీప్యాట్లను కట్టుదిట్టమైన భద్రతతో గోదాములో భద్రపరిచినట్లు ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు వెల్లడించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయినందున గొల్లపూడిలోని గోదాములో ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరిచి సీల్ వేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు.. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఎన్నికల ఇతర సామగ్రిని భద్రపరిచే కలెక్టరేట్‌లోని గోదామును పరిశీలించి దానికి కూడా సీల్ వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎం, వీవీప్యాట్లను పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా గొల్లపూడిలోని గోదాములో భద్రపరిచినట్లు తెలిపారు. స్టాట్యుటరీ కవర్స్, ఫారాలు, రిజిస్టర్లు వంటి ఇతర ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టరేట్‌లోని ప్రత్యేక గోదాములో సురక్షితంగా భద్రపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వి.శ్రీనివాసరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

గన్నవరంలో వంశీ కార్యాలయం వద్ద పోలీసుల మొహరింపు

అపార్టుమెంట్‌పై ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు అనుయాయులు దాడి చేసిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. గన్నవరంలోనూ దాడులు చేస్తారని అనుమానంతో పోలీసులు పెద్దఎత్తున కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అయితే వైసిపి కార్యాలయ భవనం యజమానులు అక్కడ ఉన్న వైసిపి హోర్డింగులను మొత్తం తొలగించారు. వైసిపి రంగుల స్థూపాన్ని బద్దలు కొట్టారు. కార్యాలయ గేట్లకు తాళాలు వేశారు. ఈ భవనం తమది అన్నట్లుగా ప్రకటించారు. ఎంఎల్ఎ వంశీ తమ భవనాన్ని అద్దెకు తీసుకొని కార్యాలయం పెట్టినట్లు చెబుతున్నారు. గొడవలు జరుగుతున్న నేపథ్యంలో భవనాన్ని అసలు యజమానులు స్వాధీనంలోకి తీసుకున్నారని తెలిసింది.

మా వారిని రెచ్చగొట్టారు

పేర్కొన్నారు. వారిని 9 గంటల కల్లా వదలకపోతే తాను ఆందోళనకు దిగుతానని హెచ్చరించారు. పోలీసుల తీరును చంద్రబాబు దష్టికి తీసుకెళతానని చెప్పారు. కొంతమంది పోలీసులు ఇంకా వైసిపికి కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. వాళ్లు ఇచ్చిన డబ్బులకు న్యాయం చేస్తున్నారా అని ప్రశ్నించారు. కొంతమంది ఎసిపిలు వంశీ మంచోడని కితాబిస్తున్నారని పేర్కొన్నారు. వాళ్ల మనుషులకు పోలీసులు ఒత్తాసు పలుకుతున్నారని తెలిపారు. తమ వారిని వెంటనే వదలేయాలని, బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



ప్రజాశక్తి - విజయవాడ : గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో 24 రోజులుగా జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి.దేవానంద రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు, ప్రముఖ రచయిత జి.వి.పూర్ణచందు హాజరయ్యారు. అతిథులను విద్యార్థులు తాము తయారు చేసిన పుష్ప గుచ్ఛాలతో వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవానందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చిన వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే విధంగా ప్రభుత్వం గ్రంధాలయాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించటం శుభ పరిణామన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకను వెలికితీసే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. డిఇఒ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీ కాలంలో కూడా ఇలాంటి కార్యక్రమాలకి హాజరు కావటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులు శిక్షణా శిబిరంలో నేర్చుకున్న అంశాలను ప్రదర్శించారు. పాటలు, దేశ భక్తి గేయాలు పాడారు, 24 రోజులుగా నేర్చుకున్న అంశాల్లో పోటీలు జరిగాయి. అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి కే.రమాదేవి పాల్గొన్నారు.

అలాగే సత్యనారాయణపురం లోని చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో 21 రోజుల నుండి జరుగుతున్న వేసవి శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి శారదా కాలేజ్ ప్రిన్సిపాల్ లుక్కా శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పోటీతత్వాన్ని చిన్నతనం నుంచే విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్, రిసోర్స్ పర్సన్ రిటైర్డ్ లెక్చరర్ బి.సావిత్రి, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ టి.సుబ్బన్న, రిటైర్డ్ ఉద్యోగి కె. కనకదుర్గ దేవి, సోషల్ వర్కర్ అన్న పూర్ణ, ఆర్. శ్రీనివాసులు, విద్యావేత్త వినోద్ కుమార్ పాల్గొన్నారు. చిన్నారి శ్రీతన్విని క్లాసికల్ డాన్స్ పోటీలో అందరిని అలరించి, డాన్స్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచింది. అనంతరం ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు, ప్రశంశా పత్రాలు అందజేశారు.



సమిష్టి కృషితోనే సమర్ధంగా ఎన్నికల నిర్వహణ : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడానికి ఎన్నికల అధికారులు, సిబ్బంది టీం స్పిరిట్‌తో పనిచేశారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రశంసించారు. 2024 సాధారణ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించిన సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి అభినందన సభ శుక్రవారం జడ్పీ కన్వెన్షన్ హాల్లో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా, రీపోలింగ్ లేకుండా ఎంతో సమర్ధవంతంగా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించిన ఎన్నికల అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ ఎన్నికల అంశాలకు సంబంధించి ఏర్పాటు చేసిన నోడల్ అధికారుల బందం ఎంతో చక్కగా పని చేసిందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా శాంతి యుతంగా నిర్వహించుటకు సహకరించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, వారి పోలీస్ బందాన్ని కలెక్టర్ అభినందించి ఘనంగా సత్కరించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తమ సంపూర్ణ సహకారాన్ని అందించారన్నారు. తొలుత జాయింట్ కలెక్టర్, గన్నవరం రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, మచిలీ పట్నం, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఆర్డీవోలు ఎం. వాణి, పి. పద్మావతి, డి. రాజు, అవనిగడ్డ ఆర్‌ఓ బాలసుబ్రమణ్యం, పామర్రు ఆర్వో శ్రీదేవి, 16 ఎన్నికల అంశాలపై నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణలో వారి అనుభవాలను సమావేశంలో వివరించారు. అనంతరం ఎన్నికల అధికారులు సిబ్బందిని కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఓ శాలువ, మేమెంటోలతో సత్కరించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి లు జి. వెంకటేశ్వరరావు, ఎస్ వి డి ప్రసాద్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఏ ఈ ఆర్ వో లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అధికారులకు మెమెంటో అందజేస్తున్న కలెక్టర్ డికె బాలాజీ



సాయం అందిస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-మోపిదేవి : అగ్ని ప్రమాద బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి సబ్ బ్రాంచ్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, వైస్ చైర్మన్ రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి కందుల సీతారామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సహాయం అందచేశారు. మోపిదేవి మండలం మోపిదేవి శివారు బోడగుంట గ్రామంలో ఇటీవల బందెల ఏసురత్నం పూరిల్లు అగ్నిప్రమాదం కారణంగా పూర్తిగా కాలిపోయింది. అగ్ని ప్రమాద బాధితులకు శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జిల్లా శాఖ సమకూర్చిన స్టీలు సామాన్లు, సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు తమవంతు సహాయంగా అందచేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు, పెదకళ్ళేపల్లి వీఆర్వో గౌరు వెంకట రమణ, మోపిదేవి రెవెన్యూ అధికారి సీనియర్ అసిస్టెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, మోపిదేవి విఆర్వో మూర్తి, వీఆర్‌ఏ మురళి పాల్గొన్నారు.



కొల్లు రవీంద్రను కలిసిన ఉద్యోగుల సంఘం నేతలు

ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గత ప్రభుత్వం హాయంలో సిపిఎస్ ఉద్యోగుల పైన విచక్షణారహితంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేసేలా చర్యలు తీసుకోవాలని ఎపిసిపిఎస్ ఉద్యో గుల సంఘం రాష్ట్ర ఉద్యోగుల సంఘ నాయకులు శుక్రవారం సంఘం ఆద్వర్యంలో కొల్లు రవీంద్రను మర్యాద పూర్వకంగా కలసి విజ్ఞప్తి చేశారు.దీనిపై రవీంద్ర సానుకూలంగా స్పందించి మీపై పెట్టిన కేసులు ఎత్తివేసే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో సిపిఎస్ ఉద్యోగులకు మంచి మేలు జరిగేలాగా మా అధినాయకత్వంతో చర్చించి త్వరలో ఒక మంచి శుభవార్తని ఉద్యోగులకు అందిస్తాం అని తెలియజేశారు. అనంతరం రవీంద్రను దుష్యావులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపి సి పి ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు పేపటి సత్యనారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బి.వి.మల్లికార్జునరావు, సిపిఎస్ కష్ణాజిల్లా అధ్యక్షులు .కె. నాంచారయ్య, కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు తూమురు శేఖర్ , ఏపీ ట్రెజరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ బాబు, ఏపీటీఎఫ్ నాయకులు లంకేష్ , తమ్ము నాగరాజు , నడకుదుటి రామ బ్రహ్మం, వై. శంకర్, జి శ్యామ్ కుమార్ కల్పన,వై.సురేష్ ,శొంఠి అంకర తదితరులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్‌కు పలువురు శుభాకాంక్షలు



బుద్ధప్రసాద్‌ను కలిసిన ఎన్‌జిఒ నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ గెలుపు చరిత్ర అని విజయవాడ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తెలిపారు. శుక్రవారం అవనిగడ్డ బుద్ధ ప్రసాద్ స్వగహానికి విచ్చేసిన వారు ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలపై బుద్ధ ప్రసాద్తో చర్చించారు, అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో అవనిగడ్డ నియోజకవర్గం అభివద్ధి పూర్తిగా కుంటుపడిందని మరల అవనిగడ్డ నియోజకవర్గం అభివద్ధి బాటలో నడవాలంటే బుద్ధ ప్రసాద్ వాళ్ళ మాత్రమే సాధ్యమవుతుందని నియోజకవర్గ ప్రజలు తీసుకున్న నిర్ణయం సరైనదే అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్ రామ్ కూడా పాల్గొన్నారు.

బుద్ధ ప్రసాదుకు జర్నలిస్టుల శుభాకాంక్షలు

మండలి బుద్ధ ప్రసాదను దివిసీమలోని ఆరు మండలాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం డివి సీమ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుద్ధ ప్రసాదును ఆయన స్వగహం వద్ద కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి బుద్ధ ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పుట్టి శ్రీనివాసరావు, నడకుదుటి లీలా బ్రహ్మేంద్ర, సీనియర్ పాత్రికేయులు సింహాద్రి కష్ణ ప్రసాద్, అవనిగడ్డ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు కోట సుబ్బారావు, జె ఎస్ శాస్త్రి గడ్డిపాటి సుధీర్, కె యు గ గా రిన్, గరికపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

ఎన్జీవో నాయకుల శుభాకంక్షలు

అలాగే మండలి బుద్ధ ప్రసాద్ ను ఈస్ట్ కష్ణ ఎన్జీవో నాయకులు, దివి యూనిట్ ఎన్జీవో నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వీరంతా బుద్ధ ప్రసాద్ స్వగహానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ కష్ణ ఎన్జీవో ఉపాధ్యక్షులు బండ్రెడ్డి రాజేంద్ర కుమార్, దివి యూనిట్ అధ్యక్షులు సిరివి శెట్టి సురేష్, కార్యదర్శి డి పద్మ, కోశాధికారి వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఎస్ వెంకటస్వామి, శేషగిరి అనురాధ పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్‌కు 'రాయపూడి' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన పార్టీ రాజకీయా వ్యవహారాల ఇంచార్జ్, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గం నుండి గెలుపొందిన నాదెడ్ల మనోహర్‌ను ఆ పార్టీ కష్ణా జిల్లా అధికార ప్రతినిధి రాయ పూడి వేణుగోపాల్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం తెనాలిలోని మనోహర్ కార్యాలయంలో కలసి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాయపూడి మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ పవన్ కళ్యాణ్ కు అండగా పార్టీని ముందుకు నడిపించిన ప్రధానమైన వ్యక్తి నాదెళ్ల మనోహర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు ఆళ్లమల్ల చందు బాబు, ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి ఏసుబాబు, కష్ణ తదితరులు పాల్గొని నాదెండ్లకు శుభాకాంక్షలు తెలిపారు.



నాదెండ్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాయపూడి వేణుగోపాల్ తదితరులు

సుభాష్ చంద్రబోస్‌కు సత్కారం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ ను మల్లాయి చిట్టూరు, పూషడం గ్రామాలకు చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఘన విజయం సాధించడానికి ఎంతో కృషి చేసిన సుభాష్ చంద్రబోస్కు అభినందనలు తెలియజేస్తూ దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు మంగళగిరి వెంకటదాసు, కుంపటి రమేష్, కుంపటి రజనీబాబు, కుంపటి ఆనందబాబు, కుంపటి ఉదయ్ బాబు, కుంపటి సాయికుమార్, మట్టా రవి, కనుమూరి సంతోష్, కుంపటి శ్రీను, గురువిందపల్లి పవన్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.



చిట్టిచేతులు.. పెద్ద సాయం



ప్రజాశక్తి-గన్నవరం : ఆ చిన్నారి వయస్సు పదేళ్లు.. సేవా స్ఫూర్తి అనిర్వచనీయం అని పలువురు కొని యాడారు. గన్నవరం చెందిన కలపాల జస్వీక జాయింట్స్ జాన్స్ పాఠశాల్లో మూడోవ తరగతి చదువేతోంది. తనతో పాటు చదివే క్లాస్ మేట్ ఈశ్వర్ సాయి తేజేష్ అనారోగ్యంతో బాధపడు తున్నాడు . ప్రసుత్తం అ బాలుడి పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడ రెయినో బో పిల్లల ఆసుపత్రిలో ప్రసుత్తం వెంటిలేటర్ చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం 12 లక్షల రూపాయలు ఖర్చు అవుతోందని వైద్యులు తెలిపారు. అయితే పేద కుటుంబానికి చెందిన ఈశ్వర్ సాయి తేజేష్ తల్లిదండ్రులు ఇప్పటికే లక్షల్లో ఖర్చు చేశారు. స్నేహితుడి కష్టాలు తెలుసుకున్న అ చిన్నారి కలపాల జస్వీక మానత్వంతో తనకి తెలిసిన తోటి మిత్రులు, బంధువులు వాళ్ల నాన్న కి పరిచయం ఉన్న ప్రతి ఒక్కరిని సాయం చేయాలని కోరింది. ఆ చిన్నారి అడిగిన వెంటనే ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సాయం అందించారు. లక్ష 16 వేల రూపాయలు సేకరించి రెయిన్ బో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఈశ్వర్ సాయి తేజేష్ తల్లిదండ్రులకు సేకరించిన డబ్బులను అందజేశారు. మా పాఠశాల ఉపాధ్యాయలు నాకు చిన్ననాటి నుంచి అపదలో ఉన్న సాయం చేయాలని పదే పదే చెప్పటంతో అది నా మనస్సులో గట్టిగా నాటుకు పోయిందని, ఈనేపథ్యంలోనే తన మిత్రుడు ఈశ్వర్ సాయి తేజేష్ పరిస్థితి తెలుసుకుని డబ్బులు సేకరించానని కలపాల జస్వీక తెలిపింది. వైద్యానికి ఇంకా డబ్బులు కావాల్సి ఉందని దయచేసి ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న మా క్లాస్ మేట్ కి సహాయం చేసి నిండు ప్రాణాలు కాపాడాలని కలపాల జస్వీక కోరుతోంది..



అచ్చమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

రాణిగారితోటలో అచ్చమ్మ వర్ధంతి

ప్రజాశక్తి - విజయవాడ : రాణిగారితోటలోని గుంటూరు బాపనయ్య సిపిఎం ఆఫీసులో గుండ్లతోటి అచ్చమ్మ ఆరో వర్ధంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాణిగారితోట మహిళా సంఘం కార్యదర్శి టి.రమాదేవి, డి.రాణి అచ్చమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల కృష్ణ అచ్చమ్మ నివాళులర్పించి మాట్లాడారు. అచ్చమ్మ రాణిగారి తోటలో మహిళా సంఘం అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. అదే సందర్భంలో పార్టీ కూడా ఆమెకు సిడిఎస్ 10 డివిజన్లకు సంబంధించి నామినేటెడ్ పోస్ట్‌ను కేటాయించారు. ఆమె సిడిఎస్ ప్రెసిడెంట్‌గా కృష్ణలంక ప్రాంతంలో అనేక సేవలు చేశారు. కుటుంబ సభ్యులను పార్టీలోకి వచ్చేలా వారిని చైతన్య పరిచారన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నగర కమిటీ సభ్యులు టి.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కమిటీ సభ్యులు విజ్జి గురుమూర్తి, డి.వరప్రసాద్, శాఖా కార్యదర్శులు కందుకూరి వెంకటేశ్వరరావు, వై.కృష్ణ, పార్టీ సభ్యులు జి.గురవయ్య, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాలుడికి 'దీవెన' సాయం

ప్రజాశక్తి, వన్‌టౌన్ : అత్యంత అరుదైన మెదడుకు సంబంధిం చిన వ్యాధితో బాధ పడుతున్న గన్నవరానికి చెందిన బాలుడు సాయి తేజస్ తండ్రి రోజువారి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నారు. సహాయం కోసం దీవెన ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో దీవెన ఫౌండేషన్ విజయ వాడ సిటీ పోలీస్ వారి తరపున రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని గ్రూప్ సభ్యులు పటమట హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. పేదవారికి ఆపదలో ఉన్న వారికి సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు



దుర్గమ్మ దర్శనానికి తరలిన యాత్రికులు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి శుక్రవారం సంద ర్భంగా అమ్మవారి, స్వామి వారి దర్శ నార్ధం యాత్రికులు, భక్తులు విశేషంగా తరలి వచ్చారు. విచ్చేసిన భక్తుల రద్దీ, వేసవి దృష్ట్యా యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిత్య ఆర్జిత సేవల్లో పాల్గొని అమ్మవారిని స్వామివారిని యాత్రికులు దర్శించుకున్నారు. వేసవి సందర్భంగా భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

ముదిరాజ్‌లకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ముదిరాజ్ కులాన్ని అన్ని రాజకీయ పార్టీలు విస్మరించాయని, ఇకనైన ముదిరాజ్ సామాజికవర్గానికి అన్ని రంగాల్లో తగిన స్థానం కల్పించి న్యాయం చేయాలని ముదిరాజ్ సామాజికవర్గ నాయకులు కోరారు. రాష్ట్ర ముదిరాజ్ అధ్యక్షులు కొర్నా వెంకటనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో ముదిరాజ్ రాష్ట్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత్ కోలి ముదిరాజ్ ఆల్ ఇండియా యూత్ అధ్యక్షులు కేసరి మహేంద్ర ముదిరాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ముదిరాజు కులస్తులు సుమారుగా 20 లక్షల మంది ఉన్నప్పటికీ మమ్మల్ని గుర్తించని ప్రభుత్వాలు తప్పుల జనగణన వల్ల 3 లక్షలుగా చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 175 నియోజకవర్గాల్లో కూడా ముదిరాజులును గుర్తించిన దాఖలాలు లేవని, ఒక ఎమ్మెల్యే, లేదా ఒక ఎమ్మెల్సీ కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. ముదిరాజులని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నామినేట్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. చట్టసభల్లో నామినేట్ పదవుల్లో గుర్తించవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ముదిరాజుల అందరూ ఐక్యమత్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు శివాజీ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులకు బీసీ డీ నుంచి బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని కోరారు. ముదిరాజులకు కులవృత్తి కలిగించాలని, ఉద్యోగ రంగాల్లో వెనకబడి ఉన్న ముదిరాజులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్రఅధ్యక్షులు కొర్రన నారాయణ ముదిరాజ్, ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ కార్యదర్శి సాంబశివరావు ముదిరాజ్, రాజు ముదిరాజ్, పరసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చిన్నారి ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, తోకల రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ నాయకులను సత్కరిస్తున్న దృశ్యం

ప్రొఫెసర్ అక్రమాలపై సమగ్ర విచారణ

ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ఉన్న ప్రొఫెసర్ హేమచంద్ర రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం విజయవాడ హనుమాన్ పేటలోని 'ట్రైబల్ ప్రజా సమైక్య 'రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు అక్కులప్ప నాయక్, రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, రాష్ట్ర కార్యదర్శి విష్ణు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రైవేటు యూనివర్సిటీలుగా మార్చి కొన్ని కోట్ల రూపాయలను అక్రమ మార్గంలో తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షల మంది ఎంసెట్ విద్యార్థులు పరీక్షలు రాస్తే పరీక్ష ఫలితాలను విడుదల చేయలేదని అన్నారు. గత ఐదేళ్లకాలంలో యూనివర్సిటీ ఉపకులపతులుగా వరకట్న వేధింపులు, గృహ హింస కేసులు, అవినీతి ఆరోపణలు ఉన్న వారిని తనకు అనుకూలంగా ఉన్న వారిని యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు రామ్‌రాజ్, వెంకటేష్, దివాకర్, ఈశ్వరయ్య, రఘునథ్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫెడరేషన్ సభ్యులు

ఏడాదిలో ఐసిడిఎస్ కార్యాలయం నిర్మాణం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులో ఐసిడిఎస్ ప్రాజక్టు కార్యాలయ నిర్మాణాన్ని ఏడాదిలో పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. సిడిపిఒ సత్యవతి ఆధ్వర్యంలో సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించి కేక్ కట్ చేశారు. అనంతరం ఎంఎల్ఎ అంగన్వాడి కార్యకర్తల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలు లేక అద్దె ఇళ్లలో సెంటర్లు నడుపుతున్నామని, అద్దె డబ్బులు కూడా ప్రభుత్వం నుండి సక్రమంగా రావటం లేదని అంగన్వాడీ కార్యకర్తలు మొరపెట్టుకున్నారు. తప్పకుండా అంగన్వాడీ సెంటర్ నిర్మాణం కూడా పూర్తిచేయిస్తామని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా ఒక్క మెసేజ్ రూపంలో కానీ, ఫోన్ చేసి కానీ తెలియజేస్తే తప్పకుండా పరిష్కరిస్తానని చెప్పారు. తాను రాజకీయాలకు అతీతంగా పని చేస్తానని, రాజకీయాలు చేయనని ఎంఎల్ఎ అన్నారు. అంతకు ముందు ఎంఎల్ఎను ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.



అంగన్వాడీలతో మాట్లాడుతున్న కొలికపూడి

సౌమ్యను కలిసిన ఎన్‌జిఒ నాయకులు

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామ ఎంఎల్ఎగా ఎన్నికైన తంగిరాల సౌమ్యను ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కంచికచర్ల తాలూకా యూనిట్ నాయకులు శుక్రవారం నందిగామలోని ఆమె కార్యాలయంలో మర్యదపూర్వకంగా కలిశారు. ఎన్జీవో కంచికచర్ల తాలూకా ప్రెసిడెంట్ ఏవి శివారెడ్డి సెక్రటరీ బి.వి.రవికుమార్, వైస్.ప్రెసిడెంట్ ఎం.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ వివి రెడ్డి, కె.శ్రీనివాసరావు, ట్రెజరర్ నాగుల్ మీరా తదితరులు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన ఆమె హామీ ఇచ్చునట్లు ఎన్‌జిఒ నాయకులు తెలిపారు.



సౌమ్యను కలిసిన నాయకులు



అక్రమంగా చెరువు చేపలు తరలింపు

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలం పరిధిలో గల లింగాల, దబ్బాకుపల్లి జాయింట్‌లో గల గుల్ల చెరువు లింగాలకు సంబంధించి పంచాయితీకి సుమారు 30 ఎకరాలు, దబ్బాకుపల్లి పంచాయతీకి సంబంధించి సుమారు 90 ఎకరాల విస్తీర్ణంలో గల చెరువు ఉంది. లింగాల పంచాయతీకి మాత్రమే సుమారు 30 ఎకరాలకు అగ్రిమెంట్ అయినట్లు సమాచారం. దబ్బాకుపల్లి పంచాయతీకి సంబంధించిన చెరువుకు మాత్రం ఎటువంటి రుసుం చెల్లించకుండా అక్రమంగా సుమారు 90 ఎకరాల్లో చేపలను పట్టుకొని మార్కెట్లకు తరలిస్తున్నట్లు సమాచారం. అధికారులు మాత్రం ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారని ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం పట్ల వారికి గట్టి ముడుపులు అందినట్లు ప్రజలు నుండి గుసగుసలుగా వినిపిస్తున్నాయి. వెంటనే మండల, జిల్లాస్థాయి అధికారులు స్పందించి వాస్తవాలను గమనించి అక్రమంగా తరలించబోతున్న చేపలను నివారించాలని, అక్రమ తరలింపునకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొందరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వికలాంగ బాలలను కలిసిన దృశ్యం



వికలాంగ బాలల నమోదు సర్వే

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలోని అన్ని గ్రామాలలో వికలాంగ బాలబాలికల నమోదు కోసం ఐఇఆర్‌పిలతో ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి ఈ.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు ప్రత్యేక అవసరాల పిల్లల కోసం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రత్యేక విద్యను అందిస్తున్నారు. ప్రతి సోమవరం భవిత కేంద్రంలో అవసరమైన విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహిస్తున్నట్లు అవసరమైన విద్యార్థులకు మెడికల్ క్యాంపులు నిర్వహించి వారికి కావల్సిన ఉపకరణాలు అందిస్తున్నట్లు తెలిపారు. సంవత్సరానికి ఒకసారి స్కాలర్ షిప్స్ అందిస్తారని అన్నారు. ప్రత్యేక అవసరాల గల బడిఈడు పిల్లలందరూ భవిత కేంద్రం లేదా స్థానిక పాఠశాలలో నమోదు అవ్వాలని తెలిపారు. ప్రతి తల్లితండ్రులు వికలాంగ బాల బాలికలను అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పి ఉపాధ్యాయులు యం.కృష్ణ ప్రసాద్, డి.రాముడు పాల్గొన్నారు.

కార్మికులకు ఉపాధి బకాయిలు చెల్లించాలి



బందరు మండలంలో కూలీలతో మాట్లాడుతున్న పవన్‌కుమార్



గుడ్లవల్లేరు మండలంలో కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు బకాయిలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఉపాధి పనుల పరిశీలనలో భాగంగా మచిలీపట్నం మండలంలోని గుండుపాలెం గ్రామ శివారు కష్ణాపురం కూలీలతో మాట్లాడారు. ఈ వారంతో కలిపి ఐదు వారాల డబ్బులు రాని కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అలాగే కూలీ రూ. 250 మాత్రమే పడుతుందని, వంద రోజులు పని కల్పించడం లేదని కూలీలు ఆయనకు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ అధికారులు లెక్కల ప్రకారం జిల్లాలో లక్ష్యానికి మించి పని దినాలు పూర్తయ్యాయని చెప్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం వంద రోజులు పని చేసిన కూలీల సంఖ్య చాలా నామమాత్రంగా ఉందన్నారు. 60 రోజులకు మించి పని దినాలు కల్పించలేదని కూలీలు తెలిపారని అన్నారు. ఈ నేపథ్యంలో లక్ష్యానికి మించిన పని దినాలు జరిగాయని చెప్తున్న అధికారులు మాటలకు వంద రోజులు పని దొరకడం లేదని చెప్తున్న కూలీల మాటలకు వ్యత్యాసం కనిపిస్తుందన్నారు. జిల్లాలో లక్ష్యానికి మించి జరిగిన పని దినాలు కూలీలకు అందకుండా ఏమయ్యాయో తెలియని పరిస్థితి జిల్లాలో ఉందన్నారు. దీనికి అధికారులే సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా మే 20 నాటికి కూలీలకు డబ్బులు చెల్లించామని చెప్తున్నప్పటికీ కింది స్థాయిలో మాత్రం పరిస్థితి దీనికి భిన్నంగా ఉందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కూలీ ఎందుకు జమ చేయడం లేదో తెలపాలన్నారు. వ్యవసాయంలో యాంత్రికరణ పెరగడం వల్ల వ్యవసాయ కార్మికులకు పనిరోజులు తగ్గిపోయాయి. కావున ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా 600 రూపాయల కూలీ పెంచాలని, గతంలో కల్పించిన సౌకర్యాలు కల్పించాలని, పనిచేసిన దానికి పే స్లీప్పులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో సిఐటియు మచిలీపట్నం మండల కార్యదర్శి సి.హెచ్. జయరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ఉపాధి కూలీ రేటు 600 రూపా యలు చేసి ప్రతి మనిషికి 200 పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి రాణి కోరారు. మండలంలోని వడ్లమన్నాడు శివారు కొంగంచర్ల చెరు వులో 200 మంది ఉపాధి కులీలు తవ్వకం పనులను శుక్రవారం స్థానిక నాయకులు బి.వి.శ్రీనివాసరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలకు మంచి నీరు , మెడికల్ కిట్, పలుగు పార కలిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కటికల యాకోబు, కార్యదర్శిగా మాదాసు మురళీకష్ణ, ఉపాధ్యక్షులుగా మోటపర్తి రేణుకరాజు, సహాయ కార్యదర్శి గా పామర్తి రమాదేవి కమిటీ సభ్యులుగా బట్టిన శివశంకర్, వి.సత్యవతి,కె.భవాని, పామర్తి రామసాయి, కట్టా సోమయ్య, జొన్నలగడ్డ పద్మ,సింగంశెట్టి సురేషబాబు, తోట నాగపుష్పవతి, పి.నాగమణి,పామర్థి వీరఅమలేశ్వరమ్మ, యార్లగడ్డ పార్వతి,కాగిత గురునాధం, ఎర్రపోతు దుర్గాభని, గుంటూరు రమ్య,జంగం అశ్విని, గరికముక్కు కుమారి, జంగం కుమారి, పెండెం నాగమణి, మోదుగుమూడి రంగారావు, ధనుకొండ రేణుకారవు, బెల్లంకొండ రేణుకారావు పామర్తి వీరవెంకటేశ్వరవు, మోదుగుమూడి కనకదుర్గ, చాట్రగడ్డ భశ్వేశ్వరరావు, కట్టా సాయమణి, కట్టా ఆదిలక్ష్మి, మోదుగుమూడి భాగ్యలక్ష్మి, యార్లగడ్డ పార్వతి, బెల్లంకొండ తేజ కౌలు రైతు సంగం మండల ఉపాధ్యక్షులు మాదాసు సుబ్బయ్య పాల్గొన్నారు.



కాగితకు పుష్ప గుచ్చాన్ని అందజేస్తున్న బండి రామకృష్ణ

కృష్ణ ప్రసాద్‌కు 'రామకృష్ణ' అభినందనలు

ప్రజాశక్తి-పెడన : పెడన శాసనసభ్యుడు కాగిత కష్ణ ప్రసాద్‌కు మచిలీపట్నం జనసేన పార్టీ సమన్వయకర్త బండి రామకృష్ణ అభినందనలు తెలిపారు. శుక్రవారం బంటుమిల్లి మండలం నాగేశ్వరరావు పేట లోని కాగిత నివాసానికి చేరుకుని బండి రామకష్ణ, టిడిపి జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు గోపు సత్యనారాయణలు పుష్పగుచ్చాలని అందజేసి శాలువాలను కప్పి సత్కరించారు. అలాగే జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, ఉపాధ్యక్షులు మహమ్మద్ సమీర్, డివిజన్లో ఇన్చార్జులు రమేష్ రామ్ జ్యోతి మైఖేల్ తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : శ్రీ కష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతి వద్ద ఆశ్రమం, కరుణా పీఠం వృద్ధాశ్రమంలోని వద్దులకు అన్నదానం చేసి, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ బత్తుల వీరరాఘవమ్మ 3వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారులు బత్తుల వెంకటప్రసాద్, సుధాకర్, కంచర్ల సామ్రాజ్యం, సౌజన్యంతో వృద్ధులకు అన్నదానం, దుప్పట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, కేశంశెట్టి అజయ్‌కుమార్ , అత్తులూరి బాలాజీతదితరులు పాల్గొన్నారు.

10న విగ్రహాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రాంతంలో పేద విద్యార్థుల విద్యాభివద్ధికి పాటుపడిన మహనీయులు వేములపల్లి కోదండ రామయ్య దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఈనెల 10న కేసరపల్లి వికేఆర్ కళాశాల ప్రాంగణంలో జరుగుతుందని కళాశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు వెంకట్ మోటపర్తి తెలిపారు. శుక్రవారం కళాశాలలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. గన్నవరం ప్రాంతంలోనే కాదు కష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలో వేములపల్లి కోదండ రామయ్య అంటే తెలియని వారు ఉండరని చెప్పారు. 52 ఏళ్ల క్రితమే గన్నవరం ప్రాంతంలో పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదే అన్నారు. ఆయన ఆశయాల బాటలో తాము నడుస్తున్నామని తెలిపారు. కేసరపల్లి గ్రామంలోని నూతన ప్రాంగణంలో అత్యాధునిక వసతులతో కళాశాల నిర్మాణం చేశామన్నారు. 10న కోదండరామయ్య జయంతి కావడంతో కళాశాలలో కోదండ రామయ్య, లక్ష్మీ



మాట్లాడుతున్న వెంకట్

అన్నపూర్ణమ్మ దంపతుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల అభివద్ధికి అనుగుణంగా అనేక కొత్త కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, ప్రముఖులు హాజరవుతారని చెప్పారు. ఈ సమావేశంలో కళాశాల పూర్వ విద్యార్థుల కమిటీ కార్యదర్శి మురళీకష్ణ, ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి : కొల్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నం నియోజకవర్గ శాసన సభ్యునిగా ఎన్నికైన కొల్లు రవీంద్రను మచిలీపట్నం మీడియా మిత్రులు శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మచిలీపట్నంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులంతా రవీంద్రకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



కొల్లు రవీంద్రను సత్కరిస్తున్న జర్నలిస్టులు



ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : టిడిపి గెలవాలనీ, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, గన్నవరంలో యార్లగడ్డ విజయం సాధించాలని కోరుతూ అలా జరిగితే పెదవుటపల్లిలోని బ్రదర్ జోసఫ్ తంబి దేవాలయంలో 101 టెంకాయలు కొడతాను అని మొక్కుకున్న తెలుగు దేశం మండల మహిళా నాయకురాలు, యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి, గ్రామ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండవ రమ్యకష్ణ మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామ పార్టీ నాయకులు శ్రీకాంత్, రామకష్ణ కొండేటి కొండలరావు, కొండేటి వెంకటేశ్వరరావు, వేగే సూర్యనారాయణ, గొట్టుముక్కల కష్ణారావు ,మేడేపల్లి రమ, సాయి ప్రత్యూష పాల్గొన్నారు.

బి.ఫార్మసీ పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వ విద్యాలయం బీ ఫార్మసీ ఎనిమిదవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి గురువారం విడుదల చేసారు. విశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలల్లో 207 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 178 మంది ఉత్తీర్ణులు కావడం తో 85.99 ఉత్తీర్ణత శాతం నమోదు అయ్యింది. అలాగే 19 మంది సప్లమెంటరీ విద్యార్థులు పరీక్షలు కు హాజరు కాగా 68.42 ఉత్తీర్ణత శాతం సాధించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి , రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా కిరణ్ కుమార్, పరీక్షల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవింగ్‌లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ, మచిలీపట్టణం డిపోలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణా కళాశాలను ఆగస్టు 29 2020 న ప్రారభించామని, ప్రస్తుత కాలంలో డ్రైవర్ల కొరతను అధిగమించడానికి, నిరుద్యోగ యువతకు తగిన ఉపాది అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా డ్రైవింగ్ శిక్షణా కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు మచిలీపట్నం ఆర్టీసి డి పో మేనేజర్ టి పెద్దిరాజు తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రవాణా శాఖ, ప్రభుత్వ అగ్నిమాపక శాఖ, ప్రభుత్వ కార్పొరేషన్స్, వివిధ శాఖల సహకారం తో ఇప్పటివరకు 19 బ్యాచ్ లలో 302 మందికి శిక్షణ ఇవ్వబడి ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ద్వారా హెవీ లైసెన్స్ లు ఇప్పించామన్నారు. 20వ బ్యాచ్ త్వరలో ప్రారంభిస్తామని, ప్రతి బ్యాద్‌లో 16 మంది ని మాత్రమే చేర్చుకుంటామన్నారు. ఈ బ్యాచ్‌లో 4 ఖాళీలు ఉన్నవని ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకొన్నవారికి 20వ బ్యాచ్‌లో చేరుటకు అవకాశం ఉందన్నారు. మచిలీపట్టణం హెవీ డ్రైవింగ్ స్కూల్ లో శిక్షణ పొందగోరు వారు ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఎల్ఎంవి లైసెన్సు పొంది ఒక సంవత్సరము సీనియారిటీ గల అభ్యర్థులు రూ.23,600 పీజు మచిలీపట్టణం డిపో నందు చెల్లించి హెచ్ వి డ్రైవర్ శిక్షణ పొందవచ్చునని అన్నారు. శిక్షణ పొందగోరు అభ్యర్థులు మరిన్ని వివరములకు మరియు తగిన సమాచారం కొరకు మచిలీపట్టణం డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించగలరని కోరారు.

స్టేడియంలో జాతీయ క్రీడలకు ప్రోత్సాహం : వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : గుడవాడ నుంచి ఎంఎల్ఎగా గెలుపొందిన వెనిగండ్ల రాము శుక్రవారం ఎన్‌టిఆర్ స్టేడియం, మున్సిపల్ కార్యాలయాలను సందర్శించారు. తొలుత ఎన్‌టిఆర్ స్టేడియంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్టేడియంతో పాటు పట్టణ ప్రజలకు పరిపాలన అందించే పురపాలక సంఘ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్‌టిఆర్ స్టేడియంలో జాతీయస్థాయి క్రీడాలను జరిగే విధంగా కృషి చేస్తాన్నారు. పట్టణ ప్రజలకు ఆరోగ్య రక్షణ కోసం పారిశుద్ధ్యం మెరుగుదల కోసం, అధికారులు ప్రజలకు జవాబుదారి తనంగా ఉండేల చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, డా॥ గోర్జి సత్యనారాయణ. టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



స్టేడియంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం



చంద్రబాబును కలిసిన ఎంఎల్‌ఎ శ్రీరాం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 2024 అసెంబ్లీ ఎన్నికల్లో జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని శుక్రవారం ఉండవల్లిలో చంద్రబాబు నాయుడు నివాసంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు.



శ్రీరాంను సన్మానిస్తున్న దృశ్యం

మర్యాదపూర్వక కలయిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్నికల్లో గెలుపొందిన జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), పార్లమెంటు ఇన్‌ఛార్జి నెట్టెం రఘురాంలను శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ పి.శాంతి, జగ్గయ్యపేట గ్రూప్ టెంపుల్స్ అధికారి పి.జయప్రకాష్ బాబు ఎండోమెంట్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. జగ్గయ్యపేట డివిజన్లోని దేవాలయాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.

శ్రీరామ్‌ను కలిసిన సచివాలయ ఉద్యోగులు

గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పుల్లారావు, ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రాము, ఉపాధ్యక్షులు వామన్ నాయక్, మండల స్థాయి నాయకులు, ఫెడరేషన్ సభ్యులు శుక్రవారం శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వికలాంగ బాలలకు ప్రభుత్వ సేవలు

ప్రజాశక్తి - మైలవరం : వికలాంగ బాలల కోసం ప్రభుత్వం అందజేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు మండల విద్యాశాఖ అధికారులు బాలు, పివి నరసింహారావు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో వికలాంగులను గుర్తించే కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులను గుర్తించి భవిత, కేంద్రాలు, పాఠశాలలో చేర్పించి, వారికి అవసరమైన ఫిజియోథెరపీ, విద్య, అలవెన్స్ ఉచిత సేవలు అందుతాయన్నారు. 25 మందిని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.రాధారాణి, ఎం.కనకదుర్గ పాల్గొన్నారు.



ముగిసిన గ్రంథాలయ వేసవి శిక్షణా శిబిరాలు

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం శాఖ గ్రంథాలయంలో గత కొన్ని రోజులుగా నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరంలో గెలుపొందిన విజేతలకు శుక్రవారం ముగింపు సందర్భంగా ప్రశంసా పత్రంతో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోయ సుధా, జడ్ నాగిరెడ్డిలు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలను, గ్రంథాలయాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి.సురేష్ బాబు, టి.సాంబశివరావు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: పట్టణంలోని ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 23 రోజులుగా జరుగుతున్న వేసవికాల విజ్ఞాన శిబిరం ముగింపు సభ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కవి, రచయిత, తెలుగు భాష ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట మండల అభివృద్ధి అధికారి రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఈ వేసవికాల శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకొని అనేక రకాలుగా తమ నైపుణ్యాన్ని పెంచుకోవడం ఎంతో ఆనందదాయకమని, విద్యతో పాటు వివిధ రకాల నైపుణ్యాలను విద్యార్థులు నేర్చుకోవడం ఎంతోఅవసరమనీ, విద్యార్థి దశలో విద్యను అభ్యసించడంతో పాటు ఇలాంటి శిక్షణాకార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులు తమజీవన నైపుణ్యాలను పెంచుకోవాలని అప్పుడే జీవితంలోని ఎంతో అభివద్ధి సాధిస్తారని అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రమేష్ బాబు బహుమతులను అందజేశారు. ఈ వేసవికాల శిక్షణ శిబిరంలో ఉచితంగా శిక్షణ ఇచ్చిన శిక్షకులు దోసపాటినాగేశ్వరరావు, టి.వినోద్, మణిరత్నం, అల్లిక చంద్రశేఖర్, నాగమల్లిలను రమేష్‌బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలన అధికారిణి ఆలేటీ ప్రభ, సిబ్బంది, శ్యామల, బిడిసి రమేష్, సత్యవతి, రాము, బిడిసి నాగ మల్లికా తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల : కంచికచర్ల,శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా క్యాంప్ ముగింపు సభ గ్రంథాలయాధికారి అల్లూరి రామచంద్రుడు అధ్యక్షతన జరిగింది. కంచికచర్ల మండల విద్యా శాఖాధికారి భూక్య బాలాజీ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆట పాటల్లో రాణించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందజేస్తుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. సమ్మర్ క్యాంపు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఇంగ్లీష్ మాస్టర్ రవిబాబు, భవిత సెంటర్ హెచ్ ఎం.ఎమ్ కనకారావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఏ.కనకారాజు, సహిత విద్య టీచర్ ఎమ్.నాగమణి, రిటైర్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు, డాన్స్ మాస్టర్ బి.రాహుల్ యోగా మాస్టర్ మాణిక్యాలరావు, డ్రాయింగ్ మాస్టర్ ఎమ్.సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్రాఫ్ట్, యోగా, డ్రాయింగ్, డాన్స్, పాటలు ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఇబ్రహీంపట్నం : వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా కొండపల్లిలోని గ్రంథాలయంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పట్ల కామేశ్వరరావు గారి అధ్యక్షతన సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అన్నారు ప్రతి విద్యార్థి విజ్ఞానంతో పాటు శాస్త్రీయ దక్పథం కలిగి ఉండాలి అన్నారు ప్రశ్నించే విధానం అలవాటు చేసుకోవాలని ప్రశ్నే అభివద్ధికి మూలం అన్నారు విశ్రాంత ఉద్యోగి పి హరి నారాయణ, గ్రంథాలయాధికారి డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యాసవిజ్ఞాన శిబిరాన్ని మే 15 నుండి జూన్ 7 వరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుస్తక పఠనం పుస్తక సమీక్షలు చెస్ పోటీలు ఇతర సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ బాలకష్ణారావు కె.శంకర్రావు గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమొంటోళ్లు అందజేశారు.



తిరువూరులో...

తిరువూరు : తిరువూరు, ప్రథమశ్రేణి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన సభలో విశ్రాంత ఉపాధ్యాయులు తోట ఉమా మహేశ్వరరావు, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఇ.భరత కుమారి, సాయి బాబా ట్రస్ట్ సభ్యురాలు సీత తదితరులు మాట్లాడు తూ విద్యార్థులు ఈవేసవి విజ్ఞాన శిబిరంలో నిర్వ హించిన కార్యక్రమాలలో పాల్గొని తమ జ్ఞానాన్ని పెంచు కోవటం అభినందనీయమన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు చక్కగా ఈవేసవి విజ్ఞాన శిబిరానికి హాజరయి చాలా మంచి విషయాలు, యోగ, చిత్రలేఖనం, కథలు, పద్యాలు నేర్చుకోవడం, తెలుగు భాష విశిష్టతను, ఆటల పాటలను నేర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, కాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

డిటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - విసన్నపేట : విస్సన్నపేట జడ్పీ హైస్కూల్‌లో డిటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం గంధం రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి ఆర్ అరుణ్ కుమార్ ఎన్నికల అధికారిగా కె.రాజేంద్ర ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించగా, ముఖ్యఅతిథిగా పూర్వ అధ్యక్షులు పి.కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సమావేశంలో అపరిష్కృతంగా ఉన్న డిఎ ఎరియర్స్ పిఆర్సి ఏరియాస్ విడుదల చేయాలని ఎన్నికల హామీ ప్రకారం 117 జీవో రద్దు చేయటానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని బోధనకు అంతరాయం కలిగిస్తున్న యాప్సను రద్దు చేయాలని ఆన్లైన్ చేసే విధానం రద్దు చేసి మాన్యువల్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఒకటో తారీఖున జీతాలు వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పాఠశాలల్లో తెలుగు ఇంగ్లీష్ మీడియం రెండు కొనసాగించాలని పిఎఫ్ ఈయల్స్ సకాలంలో విడుదలయ్యేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గంధం రామారావు జిల్లా కార్యదర్శిగా టి.అరుణ రాష్ట్ర కౌన్సిలర్‌గా టి.యాకోబు, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బి.బాలాజీ కె.కృష్ణమోహన్ బి.గోవిందు కె.జె.విభూషణం, ఎల్.వెంకటేశ్వర రావు కె.జయరావు, బి.రామారావు, డి.ఉమామహేశ్వరి ఎం.లక్ష్మీ భవాని ఎన్నికయ్యారు.

ఈ విజయం ప్రత్యేకమైనది : ఎంఎల్‌ఎ శ్రీరాం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: నాడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల అరాచకంపై చెంప చెల్లుమనిపించేలా ప్రజలు తీర్పునిచ్చారని, ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హర్షం వ్యక్తం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ఘన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని రాజగోపాల్ స్వగృహంలో నియోజకవర్గంలోని నలుమూలల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దంపతులను వారి స్వగృహంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ ఈ విజయం ఎంతో ప్రత్యేకమైందని, ఎన్నికలకు ఆరు నెలల ముందే తన గెలుపు ఖాయమైందన్నారు. తనకి 15,977 మెజార్టీ అందించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

పర్యావరణ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని సస్టెయినబిలిటీ, పర్యావరణ సారథ్యం పట్ల తమ నిబద్ధతను తెలిపేందుకు వెల్‌స్పన్ అధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి కుమార్ మాట్లాడుతూ అన్ని శాఖల ఉద్యోగులు ఏకతాటిపైకి రావడంతో పాటు మన గ్రహాన్ని కాపాడటానికి అంకిత భావంతో చేస్తోన్న తమ ప్రయత్నాలను వెల్లడించారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ ప్రాముఖ్యతపై తమ ఆలోచనలను వారు పంచుకోవడంతో పాటు మన భూగోళాన్ని రక్షించుకోవడానికి చేపట్టే సమ్మిళిత కార్యక్రమాల ప్రభావాన్ని వెల్లడించారు. ఈ వేడుకలలో ప్రధాన ఆకర్షణగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వానించామని అన్నారు మొత్తం 66 మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు



శ్రీమన్నారాయణను సన్మానిస్తున్న దృశ్యం

శాటిలైట్ ఉద్యోగికి సన్మానం

ప్రజాశక్తి - తిరువూరు : మన కలల కోసం మనం కష్టపడకపోతే వేరే వారి కలల కోసం మనం కష్ట పడాల్సి వస్తుందని ఎల్‌ఐసి తిరువూరు శాటిలైట్ ఆఫీసులో పని చేస్తూ ఉద్యోగోన్నతిపై కర్నాటక రాష్ట్రం, గుల్బర్గ్ బ్రాంచ్ మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న శ్రీమన్నారాయణ అన్నారు. ఏజెంట్లు, డివోలు, కీయా, ఏఓఐ, లియాపి యూనియన్ల నాయకులు శుక్రవారం తిరువూరు కార్యాలయంలో శ్రీమన్నారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎఓ ఫరిద్ అధ్యక్షతన సన్మాన సభలో శాటిలైట్ కార్యాలయంలో ఎఓగా వచ్చిన శ్రీమన్నారాయణ అనతికాలంలోనే అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్‌గా ఇక్కడే ఉద్యోగో న్నతి పొంది, నేడు గుల్బర్గ్ బ్రాంచ్ మేనేజర్‌గా పదోన్నతి పొందటం సంతోషకరమని బిఎం.రమేష్‌తో పాటు పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసి ఎఓఐ యూనియన్ నాయకులు పంతంగి శ్రీనివాసరావు, పామర్తి అంకులు, లీయాపి నాయకులు మామి డి.రామకృష్ణ, జగన్, సీనియర్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం

ప్రజాశక్తి - నందిగామ : సిఎం రోడ్డు ప్రారంభంలో ఎన్టీఆర్ విగ్రహం కింద శిలాఫలకాన్ని మొండితోక బ్రదర్స్ పేర్లు తెలుగుదేశం నాయకులు ధ్వంసం చేశారు. గాంధీసెంటర్‌లో నవ నందిగామ పేరులో నవ ను ధ్వంసం చేశారు. అదేవిధంగా ఆరో వార్డులో ఓపెన్ జిమ్ వద్ద ఏర్పాటుచేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి మొండితోక అరుణ్ కుమార్ ,జగన్మోహన్ రావుల ఫోటోలను ధ్వంసం చేశారు . పట్టణంలో వైసిపి ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణను పోలీసులు స్టేషన్ తీసుకురాగా, తెలుగుదేశం నాయకులు మూకుమ్మడిగా వెళ్లి అతన్ని విడిపించారు.

ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

- చిన్నారులకు బహుమతులు అందజేత



అవనిగడ్డలో...

ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ) : వేసవిలో గ్రంధాలయాలకు వచ్చి కొంత సమయం వెచ్చించి పుస్తక పఠనం ద్వారా కొంత విజ్ఞానం సంపాదించటం ఆనంద దాయకమని మండల విద్యాధికారి శ్రీలక్ష్మి విద్యార్థులను అభినందించారు. స్థానిక గ్రంథాలయ శాఖలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారిణి శ్రీలక్ష్మి పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి భాండాగారాలని సూచించారు. కాంపిటేషన్ పోటీలలో పాల్గొనే వారికి గ్రంథాలయాలలో లభించు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలను శాఖ గ్రంథాలయ శాఖాధికారిణి టీ కష్ణకుమారి పర్యవేక్షించారు.అలాగే చల్లపల్లి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో శుక్రవారం ముగింపు సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు ప్రోత్సాహక బహుమతులు అందించారు. తొలుతగా విద్యార్థులచే డాన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు ప్రతి ఒక్కరూ కూడా గ్రంథాలయాన్ని సందర్శించాలని వాటిలోని అమూల్యమైన పుస్తకాలను విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయానికి వచ్చి పత్రికలను చదివి విజ్ఞానం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ శాఖ అధికారి కే గణేష్ కుమార్ పర్యవేక్షించారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం శాఖ గ్రంథాలయంలో మే నెల15వ తారీకు నుంచి జూన్ 7 తారీఖు వరకు విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరంలో విజ్ఞానానికి సంబంధించి అనేక అంశాలలో ఆటల పోటీలు నత్య ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో సుమారు 30 మంది విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ బహుమతి ప్రధానోత్సవం లో గ్రంథాలయ అభివద్ధి కమిటీ అధ్యక్షులు సీతారామయ్య, గ్రంథాలయ అధికారి బాబురావు, తదితర గ్రామస్తులు అభివద్ధి కమిటీ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి గుడ్లవల్లేరు :** విద్యార్థులు మంచి మార్గంలో నడవడానికి వేసవి విజ్ఞాన శిబిరం ఎంతగానో ఉపయోగపడిందని గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు అన్నారు. స్థానిక శాఖా గ్రంధాలయం వద్ద గత 23 రోజులుగా విద్యార్థినీ విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పుస్తక పఠనం, పుస్తక సమీక్ష, కథలు చదివించడం, డ్రాయింగ్, క్రాఫ్ట్ వర్క్, డాన్స్, యోగ, ఆటలు పాటలు విద్యార్థులను ఎంతగానో అలరించాయి. శుక్రవారం ముగింపు సందర్భంగా విజేతలైన విద్యార్థినీ, విద్యార్థులకు, బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థిని విద్యార్థులు మెమెంటోలు, బహుమతులు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏ జే ఎల్ నరసింహారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్ వాణి కుమార్, గ్రంధాలయ అధికారులు టి వాణి, జి దేవి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గత నెల రోజుల నుండి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిర కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా గ్రంథాలయంలో నెల రోజులపాటు విద్యార్థులకు నిర్వహించిన శిక్షణా తరగతుల్లో భాగంగా చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, దేశభక్తి గీతాలు, కథలు చదవడం, కథలు చెప్పడం, పాటలు పాడటం, డాన్స్, భవద్గీత పద్యాలు తెలుగు పద్యాలు నిర్వహణ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ 2 అన్నపరెడ్డి పిచ్చయ్య, ఎస్బిఐ మేనేజర్ ఎస్ రామకష్ణారాజు, ఉపాధ్యాయులు కే భవాని, ఎం శేషగిరిరావు, కే అయ్యప్ప, కే స్నేహ తదితరులు పాల్గొనగా గ్రంథాలయ అధికారి ఎస్ ప్రభుదాస్ సిబ్బంది బి కపా రావు వెల్లంకి శ్రీదేవి పద్మజ లతోపాటు పాఠకులు కూడా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దంతనాల భాస్కరరావు, విశ్రాంత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సి.హెచ్. నారాయణస్వామి, గుడివాడ టౌన్ హైస్కూల్ గణిత ఉపాధ్యాయులు డి.చంద్రిక హాజరయ్యారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు -ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలోగ్రంథాలయ అధికారిని ఎం. వి.ఎస్ లక్ష్మి, కుమారి శ్రీజ, నాగరాజు ,రమణ నిర్వాహకులు, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** గత 21 రోజులుగా గ్రంధాలయ శాఖ వారు నిర్వహించిన వివిధ రకాల కార్యక్రమాలను వినియోగించుకున్న బాల బాలికలకు శుభాకాంక్షలు అని ఉంగుటూరు మండల విద్యాశాఖ అధికారి 2 జే సాంబశివరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రంధాలయం వద్ద గత 21 రోజులుగా గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కళారూపాలు, ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు లాంటి అంశాలపై పాల్గొన్న బాలబాలికలకు ఎంఇఓ సాంబశివరావు బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ గ్రంధాలయం అంటే తరగని జ్ఞాన సంపద అని ఎంత చదివినా, ఎంత విన్నా తరగని జ్ఞానాన్ని అందించే ఏకైక సంస్థ గ్రంధాలయ సంస్థ అని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ శాఖాధికారి ఉప్పలపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని, తద్వారా సమాజం పరిస్థితులు అర్థమవుతాయని జిపిసి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె శివరామకష్ణ అన్నారు. గ్రంధాలయ వేసవి విజ్ఞాన శిభిరం ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన శివరామకృష్ణా మాట్లాడుతూ గ్రంధాలయ సంస్థ నిర్వహిస్తున్న ఇలాంటి ప్రత్యేక కార్యక్రమం లో పాల్గొనడం ద్వారా పిల్లలకు మంచి గుర్తింపు లభిస్తుంది అని అన్నారు. దీనిని అందరూ అర్థం చేసుకుని పిల్లల తల్లి తండ్రులు గ్రామ పెద్దలు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని పిల్లలకు ప్రోత్సాహం అందించాలని కోరారు. అనంతరం గత 21రోజులుగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మెరిట్ సర్టిఫికెట్ లు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక రాజేంద్ర నగర్‌లోని గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు శుక్రవారం నాటితో ముగిశాయి. గత పదిరోజులుగా పులువురు దేశ నాయకులు, వివిధ పోటీలు, నిర్వహించి పోటీలలో గెలుపొందిన చిన్నారులకు సరోజనిదేవి, సాహితి స్రవంతి నిర్వాహకుడు లంకా సురేంద్రలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ నిర్వాహకురాలు పి.శాంతి, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** విద్యార్థులు వేసవికాలంలో గ్రంధాలయాల ఉపయోగిం చుకొని చదవడం , వ్యాసరచన పోటీలతో వేసవి శిక్షణ శిబిరాలను బాగా వినియోగించుకున్నారని పమిడిముక్కల గ్రంధాలయాధికారి షరీఫ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కదిలే దేవాలయాల గ్రంధాలయాలు ఆయన అన్నారు. ఆగినపర్రు గ్రంధాలయ శాఖలో లావణ్య, మేడూరు శాఖలో సుబ్బారావు, కపిలేశ్వరపురం, గురజాడ గ్రంధాలయ శాఖలో శిక్షణ శిబిరాలు జరిగాయి.



చల్లపల్లిలో...



గుడ్లవల్లేరులో...



పెదపారుపూడిలో...



మొవ్వ మండలంలో..



పమిడిముక్కలలో..



ఉంగుటూరు మండలం మానికొండలో..

పాఠశాల విద్య మాతృభాషలో కొనసాగించాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : నూతన విద్యా విధానం 2020 ప్రకారం పాఠశాల విద్య మాతృభాషలోనే కొనసాగేలా కషి చేయాలని తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి అధ్యక్షులు పి తులసి నాయుడు బుద్ధ ప్రసాదును కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఆమనగడ్డ నియోజకవర్గం నూతన శాసనసభ్యునిగా గెలుపొందిన బుద్ధప్రసాద్ కి శుభాకాంక్షలు తెలిపేందుకు తులసి నాయుడు సతీసమేతంగా చిత్తూరు జిల్లా పలమనేరు నుండి అవనిగడ్డకు విచ్చేసి బుద్ధ ప్రసాదు కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. భాషకు సంబంధించిన పలు అంశాలపై బుద్ధప్రసాద్‌తో చర్చించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలి బుద్ధ ప్రసాద్ నాలుగోసారి శాసనసభ్యునిగా గెలుపొందడం అభినందనీయమని, ఆయన ఎన్నిక పట్ల రాష్ట్రంలోని భాషాభిమానులందరూ తమ గెలుపుగా భావిస్తూ ఆశ్రయం వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగు భాష పరిరక్షణకు బుద్ధ ప్రసాద్ చేసిన కషి అన్వచనీయమని తులసినాదం తెలిపారు.

బుద్ధప్రసాద్‌ను కలిసిన సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామ/వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణాజిల్లా నాయకులు శుక్రవారం అవనిగడ్డ నూతన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును సత్కరించారు. శాసనసభ్యులుగా గెలుపు సాధించిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ/వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు జీ.గోపిచంద్, ఉపాధ్యక్షులు సాయిబాబు, సంయుక్త కార్యదర్శి వేమూరి లావణ్య, టీ.శ్రావణ్, ట్రెజరర్ కడవకొల్లు నవీన్, సంఘ నాయకులు సుబ్బారావు, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహం తొలగించాలని ఆందోళన

ప్రజాశక్తి-వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 42వ డివిజన్ భవానీపురం శివాలయం సెంటర్‌లో గత ఆరు నెలల క్రితం స్థానిక వైసిపి కార్పొరేటర్, బంధువులు ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి భారీ విగ్రహాన్ని డివైవర్ పగులకొట్టి సెంటర్‌లో ఏర్పాటు చేశారు. అయితే ఆ సమయంలో వైసిపి ప్రభుత్వ అధికారంలో ఉండటంతో టిడిపి నాయకులు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో జరిగిన ఎన్నికలలో ఎన్‌డిఏ కూటమి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటంతో శుక్రవారం ఒక్కసారిగా స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు శివాలయం సెంటర్‌లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం తొలగించాలని టిడిపి కార్యకర్తలు ఆందోళనకు దిగి హడావిడి చేశారు. ఒక్కసారిగా యుద్ధ వాతావరణం నెలకొంది. దీంతో భవానీపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని టిడిపి నాయకులు, కార్యకర్తలను అడ్డుకుని, అనుమతులు తెచ్చుకోవాలని వారికి సూచించారు. దాంతో గొడవ సద్దు మణిగింది.

టిడిపి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న టిడిపి నాయకులు శివాజీ, పత్తి నాగేశ్వరరావు

ప్రజాశక్తి, భవానీపురం : ఎన్డీయే కూటమి సారథ్యంలో రాష్ట్ర చరిత్రను సువర్ణాక్షరాతో లిఖించిన కాబోయే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పట్టాభిషేకం శుభ ఘడియలకి ముంద స్తుగా స్వాగతం పలుకుతూ. శుక్రవారం 41, 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, ముదిగొండ శివాజీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ భవానీపురం శివాలయం సెంటర్ నుంచి పలు వీధుల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 42 డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్, 41వ డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు ముదిగొండ శివ, 42వ డివిజన్ సెక్రెటరీ పెద్ది సతీష్, డివిజన్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, రెహమాన్, నజ్జు శివ ప్రకాష్, టిఎన్టియుసి అధ్యక్షులు హనుమంతరావు, గజపతి దివాకర్, శ్యామ్, విజయ, సంధ్య, భవానిపురం సీనియర్ నాయకులు పిట్టల సాంబశివరావు తదితరులు పాల్గొని విజయోత్సవ వేడుకలు జయప్రదం చేశారు.

నగర బహిష్కరణ పొడిగింపు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటనలకు, మత్తుపదార్ధాలను సేవించి అల్లర్లకు పాల్పడి, సమాజంలో అలజడి సృష్టిస్తున్న కృష్ణలంక పోలీస్ స్టేషన్ ఏరియాకు చెందిన షేక్ కరిముల్లా నగర బహిష్కరణను మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఆదేశాలిచ్చారు. పైన తెలిపిన షేక్ కరిముల్లా వివిధ నేరాలకు సంబంధించి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంతరం కూడా తమ నేర ప్రవృత్తిని మార్చుకోకపోవడం వల్ల, నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలుగజేస్తున్నందున ఇతనిని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి నుండి బహిష్కరించారు. నగరంలో ఉన్న చెడునడత కలిగిన వ్యక్తులపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించారు. వీరు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో చెడు నడత కలిగిన వ్యక్తులు ప్రజా జీవనానికి భంగం కలిగించటంగాని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న పక్షంలో వారిని ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేర ప్రవృత్తిని మార్చుకోకుండా నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేసి అటువంటి వారి సమాచారం సేకరించి నగర బహిష్కరణ చేయనున్నట్లు పోలీస్ కమిషనర్ పిహెచ్.డి.రామకృష్ణ తెలిపారు.

చంద్రబాబుకు సౌమ్య శుభాకాంక్షలు

ప్రజాశక్తి - నందిగామ : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని నందిగామ నియోజకవర్గ టిడిపి శాసనసభ్యులు తంగిరాల సౌమ్య శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వసంతకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - నందిగామ : మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్‌ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా) శుక్రవారం ఐతవరంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వసంత గన్నే ప్రసాద్(అన్నా)ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి శ్రీనివాసరావు, పొన్నం రవి, చావా నరసింహారావు, తాడికొండ నరేంద్ర, మల్లెల వాసు, కోవెలమూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామయ్యకు సత్కారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : టిడిపి విజయం సాధించిన సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్యను జనసేన ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామినేని రాజశేఖర్ కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టిబాబు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సౌమ్యను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీసులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను శుక్రవారం పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులు కలిశారు. నందిగామ ఎసిపి బి.రవి కిరణ్, సిఐ జె.ఆర్.కె హనీఫ్, రూరల్ సీఐ చంద్రశేఖర్, నందిగామ టౌన్ ఎస్ఐ దుర్గా మహేశ్వరరావు, వీరులపాడు మండల ఎస్ఐ మహాలక్ష్మడు, కంచికచర్ల సుబ్రహ్మణ్యం, చందర్లపాడు మండల ఎస్ఐ ధర్మరాజు బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

విజయంతో సంతోషం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి భారీ విజయం సాధించినందుకు, మండల ప్రధాన కార్యదర్శి సాకిరి వెంకట నరసయ్య యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు.

రంగు నీళ్ల సరఫరాను నివారించాలి

కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : మంచినీటి సరఫరాలో వస్తున్న రంగు నీళ్ళు నివారించి, స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేయాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం విఎంసి సర్కిల్-1 కార్యాలయంలో ఈఈ సామ్రాజ్యంకి సిపిఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ బోయి సత్యబాబు వినతి పత్రం అందజేశారు. మురుగు కాలవల్లో ఉన్న వాటర్ పైపులైన్లు తొలగించాలని, ముంపు నివారణ చర్యలు చేపట్టాలని, పాడైపోయిన కల్వర్టులు బాగు చేయాలని కోరారు. అలాగే పైప్‌లైన్‌ల కోసం తవ్విన రోడ్లను బాగు చేయాలని, టిఎస్పి వీధిలో రెండు పూటలా మంచినీరు సరఫరా చేయాలని కోరారు. దాసాంజనేయ వీధి మంచినీటి కొరత నివారణకై ఇంటర్ కనెక్షన్ కలపాలని, కొండ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న రిటైనింగ్ వాళ్ళ నిర్మాణాలు



సర్కిల్-1 ఈఈకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు, గాదే ఆదిలక్ష్మి తదితరులు

చేపట్టాలని తదితర ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, మాజీ కార్పొరేటర్ జి ఆదిలక్ష్మి, కే సూరిబాబు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు. పి రాజు, నగర కమిటీ సభ్యులు. జి సుబ్బారెడ్డి, సీనియర్ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

అల్గారిథమ్స్‌పై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్ విభాగం ఆచార్యులు బాబురెడ్డి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కంప్యూటర్స్ రంగ విద్యార్థులు అల్గారిథమ్స్‌పై నైపుణ్యాన్ని పెంపొందించుకున్నప్పుడు మంచి అవకాశాలను పొందుతారని కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ ఎం. బాబురెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో 'డిజైన్ ఆఫ్ ఎఫిషియంట్ అల్గారిథమ్స్' అంశంపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ ఎం బాబురెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్స్ విభాగంలో అల్గారిథమ్స్ చాలా ముఖ్యమైన అంశమన్నారు. కంప్యూటర్స్‌లో పట్టు సాధించాలంటే అల్గారిథమ్స్‌లో అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. ఈ అంశంపై లోతైన విశ్లేషణ చేయగలిగినప్పుడు ఈ రంగంలో మంచి పట్టును సాధించగలరన్నారు. ముఖ్యంగా కంప్యూటర్స్ రంగ విద్యార్థులు తమతమ రంగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ వాటిపై పట్టు సాధించాలని సూచించారు. ఈ విధమైన సదస్సులను



సదస్సులో మాట్లాడుతున్న బాబురెడ్డి

సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు వారివారి రంగాల్లో వస్తున్న మార్పులను తెలియజేసేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష, ఎం వెంకటేశ్వరరావు, విభాగాధిపతి పీ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కరీముల్లాకు నివాళులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : టిడిపి మైనర్టీ సెల్ నాయకుడు షేక్ కరిముల్లా గుండెపోటుతో మృతిచెందగా వారి భౌతిక కాయానికి మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నివాళులు అర్పించారు. ఇబ్రహీంపట్నం మండలం దాములూరు గ్రామంలో టిడిపి నాయకుడు షేక్ కరీముల్లా మృతదేహానికి టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య నివాళులర్పించి కరీముల్లా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టి బాబు, మైనార్టీ నాయకులు కరీముల్లా, మండల పార్టీ అధ్యక్షులు రామినేని రాజశేఖర్ కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టి బాబు మరియు మైనార్టీ నాయకులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌డిఎ విజయోత్సవం

ప్రజాశక్తి-గంపలగూడెం : ఎన్డీఏ కూటమి భారీ విజయం నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం గంపలగూడెంలో కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాయి. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరై కూటమి రేణులను ఉత్సాహపరిచారు. ఇంత పెద్ద విజయాన్ని తెచ్చిపెట్టిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎంఎల్‌ఎను కలిసిన పిఆర్‌టియు నాయకులు

ప్రజాశక్తి - నందిగామ : ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ పిఆర్‌టియు సంఘ నాయకులకు హామీ ఇచ్చారు. నూతనంగా శాసన సభ్యులుగా ఎన్నికైన వసంత కృష్ణప్రసాద్‌తో రాష్ట్రంలో ఉపాధ్యాయ ఎదుర్కొంటున్న వివిధ సమస్యల నుంచి వారి దృష్టికి తీసుకుని వెళ్లగా సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పిఆర్‌సిని ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఇప్పటికే ఖాళీలు భర్తీ చేసేందుకు నూతన మెగా డీఎస్సీని ప్రకటించాలని, ఉపాధ్యాయులతో ఫ్రెండ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని, ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రధానోపాధ్యాయులు పిఇటి పోస్టులను కేటాయించాలని, ప్రతి ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఆరు సబ్జెక్టులకు ఉపాధ్యాయుని కేటాయించాలని, విద్యా వ్యవస్థకు ప్రతిబంధకంగా ఉన్న జీవో 117ను రద్దు చేయాలని వివిధ సమస్యలను వసంత దృష్టికి తీసుకుని వెళ్లారు. సానుకూలంగా స్పందించి విద్యావ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



వసంతను సన్మానించిన పిఆర్‌టియు నాయకులు

తదనంతరం వసంత కృష్ణ ప్రసాద్‌ను పిఆర్‌టియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు పత్రికా ప్రధాన సంపాదకులు గడ్డం నారాయణరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ నవాబ్ జానీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటముక్కల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి మల్లంపాటి రాధాకష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని విటిపిఎస్ కూలింగ్ కెనాల్ స్టేజ్ 2 గేట్ వద్ద శుక్రవారం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతని ఆచూకీ తెలిసినవారు ఇబ్రహీంపట్నం పోలీసులకు తెలియచేయాలని ఇబ్రహీంపట్నం సిఐ ముత్యాల సత్యనారాయణ తెలిపారు. సుమారు 35 నుంచి 40 ఏళ్ళు, దుస్తులు తెలుపు రంగు ఆఫ్ హ్యాండ్ చొక్కా, నలుపు జుట్టు, నలుపు గడ్డం కల్గి ఉన్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఈ పోన్ నెంబర్‌లలో 9440627084, 9390681266, 08662882333 సంప్రదించాలని తెలిపారు.

ఛానల్ నిలిపివేతపై అసంతృప్తి

ప్రజాశక్తి సింగ్ నగర్ : రాష్ట్రంలో రాష్ట్ర రాజకీయాలు కొత్త విధానానికి తెరలేపాయి గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు టివి 5 ఎబిఎన్ ఛానల్‌ను వైసిపి ప్రభుత్వం బ్యాన్ చేస్తే ప్రస్తుతం నగరంలో సాక్షి, ఎన్టీవీ, టీవీ9 న్యూస్ ఛానల్ సింగ్ నగర్ ఏరియాలో ఛానల్ రాకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒకరిపై ఒకరు న్యూస్ ఛానల్ బంద్ చేసుకుంటూ పోతుంటే గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఆలోచించి కక్ష సాధింపు చర్య నిలుపుదల చేయాలని కోరుతున్నారు.

రేపటి నుండి డ్రామా జూనియర్స్ కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈనెల 9వ తేదీన జీతెలుగు ఛానల్ నందు డ్రామాజూనియర్స్ సీజన్ – సిరీస్‌ను ప్రారంభించనున్నట్లు ఛానల్ ప్రతినిధి కె.కుమార్ తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ పొందిన జీ ఛానల్ ఎప్పటికపుడు విజ్ఞాన, వినోద కార్యక్రమాలను అందిస్తుందన్నారు. ఇందులో భాగంగానే చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసే విధంగా డ్రామాజూనియర్స్ ఏడవ సిరీస్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ఈకార్యక్రమంప్రతి ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు ప్రసాకమవుతుందని తెలిపారు. వీటితో పాటు వివిధ వినోద కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్రికెట్ వీక్షణకు సీగ్రామ్ రాయల్ పలు కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సీగ్రామ్ రాయల్ స్టాగ్ మరొక నాలుగు సంవత్సరాలు ఐసీసీ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు సంస్థ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అనురాగ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2027 వరకు ఈభాగస్వామ్యం కొనసాగుతుందని తెలియచేశారు.రాయల్ స్టాగ్ ఎల్లప్పుడూ క్రికెట్ అభిమానులకు ఉత్సాహాన్ని అందించేందుకుగాను వివిధ సంస్థలతో భాగస్వామ్యం ఏర్పాటుచేసుకున్నట్లు తోలిపారు. ముఖ్యంగా క్రికెట్ ప్రేమికుల కోస లివ్ ఇట్ లార్జ కార్యక్రమం ద్వారా క్రికెట్ వీక్షణ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో క్రికెట్‌కు సంబంధించి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

వార్డు సచివాలయంపై చంద్రబాబు ఫ్లెక్సీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో పలు సచివాలయాల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పోటో లు తొలగించి టిడిపి నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు నాయుడు ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టారు.